RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జూన్ : 23 ఆదివారం సంపుటి : 28 సంచిక : 151




2 లో

## స్పీకర్ గా బాధ్యతలు చేపట్టిన అయ్యన్న

# విజయోత్సవ సంబరాలలో గునుపూడి

## పట్టణంలోని ఆర్యవైశ్య అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో కేక్ కటింగ్





అగ్ని న్యూస్,పొదిలి: టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఇంట్లో పండుగ వాతవారణం నెలకొంది.తెలుగుదేశం పార్టీ తిరుగులేని విజయం సాధించడంలో ఆర్యవైశ్యుల పాత్ర చాల కీలకంగా వ్యవహరించడంతో ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారు.ఆర్యవైశ్య అనుబంధ సంస్థలైన వాసవిక్లబ్,వాసవి వనిత వంటి సంస్థలు గునుపూడి భాస్కర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపాయి.ఈసందర్భంగా కేక్ కటింగ్ చేసి క్లబ్ సభ్యులు పంచుకొన్నారు. మా సామాజిక వర్గానికి చెందిన గునుపూడి భాస్కర్ ను పార్టి గుర్తించి ఉన్నతమైన పదవి అందించాలని వారు కోరారు. కందుల నారాయణరెడ్డి , మాగుంట శ్రీనివాసులురెడ్డి విజయానికి సహకరించి తన పిలుపు మేరకు ఆర్యవైశ్యులు టిడిపికి ఓటు వేసి పట్టం కట్టినందుకు గునుపూడి భాస్కర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపీడీవో ను కలిసిన

# టీడీపీ నాయకులు జవ్వాజి



అగ్ని న్యూస్,మార్కాపురం: మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి శనివారం మార్కాపురం ఎంపీడీవో తోట చందన ను మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందచేసి నూతన ప్రభుత్వం లో ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు అయ్యేలా కృషి చేయాలని కోరారు. మండలం లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు ఎలా జరుగుతుంది అని విచారించారు.జవ్వాజి తో పాటు దరిమడుగు గ్రామం నాయకులు పలువురు ఎంపీడీవో ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# మత్తు పదార్థాలకు బానిస కావద్దు

- డీఎస్పీ బాలసుందర రావు




అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని జీవనజ్యోతి డిగ్రీ కళాశాలలో శనివారం సే నో టు డ్రగ్స్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ బాలసుందర్రావు, గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లితండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని గుర్తుంచుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని డిఎస్పీ బాలసుందరరావు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. చెడు మార్గాల వైపు విద్యార్థులు వెళ్లకుండా మంచి చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.

# జిల్లా కలెక్టర్ గా తమీమ్ అన్సారీయా



అగ్ని న్యూస్, ఒంగోలు : ప్రకాశం జిల్లా కలెక్టర్ గా తమీమ్ అన్సారియా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తమీమ్ అన్సారియా గతంలో శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహించారు. కాగా ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన కలెక్టర్ దినేష్ కుమార్ ను అల్లూరి జిల్లా కలెక్టర్ గా బదిలీ చేశారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth
23 ఆదివారం , జూన్ 2024

## స్పీకర్ గా బాధ్యతలు చేపట్టిన అయ్యన్న

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,అమరావతి: అసెంబ్లీ స్పీకర్ గా టీడీపీ ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు బాధ్యతలు స్వీకరించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయనను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ స్పీకర్ చైర్లో కూర్చోబెట్టారు. 1983లో టీడీపీ ఆవిర్భావంతో రాజకీయ ప్రవేశంచేసిన అయ్యన్న ఒకసారి ఎంపీగా, ఏడుసార్లు నర్సీపట్నం ఎమ్మెల్యేగా విజయం సాధించారు.పలు దఫాలుగా మంత్రి గానూ పనిచేసిన అనుభవం ఉంది.

## అక్రమ మద్యం నిల్వ, తయారీ,రవాణాపై కఠిన చర్యలు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఎవరైనా  అక్రమ మద్యం, తయారు చేసినా,నిల్వ ఉంచినా, రవాణా చేసినా అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని యర్రగొండపాలెం సెబ్ ఇన్స్పెక్టర్ పి. నాగేశ్వరరావు తెలిపారు.స్థానిక గౌతమి జూనియర్ కాలేజీలో శనివారం విద్యార్థులకు గంజాయి, నార్కోటిక్ డ్రగ్స్, మత్తుపానీయాల గురించి వాటిని తీసుకోవడము వలన జరిగే అనర్థముల గురించి, వాటిని ఎలా గుర్తించడం గూర్చి అవగాహన సదస్సును  ఏర్పాటు చేశారు. ఈ సదస్సు నందు సబ్ ఇన్స్పెక్టర్ వై. మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.  ఎవరికైన అక్రమ మద్యం, తయారి కానీ, రవాణా గురించి కానీ తెలిస్తే, టోల్ ఫ్రీ నెంబర్ 14500 కు లేదా 9440902506 కు తెలపాలని కోరారు.





## కమనీయంగా శాంతి కళ్యాణం

అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణ ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో శనివారం శాంతి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు ఉత్సవమూర్తులను నేత్రపర్వంగా అలంకరించారు. ఉభయదారులుగా గల్లా భాస్కర్ రెడ్డి జయమ్మ,కలగట్ల చంద్రమోహన్ శ్రీ లక్ష్మి, శీలం చంద్రమౌళి పావని,చెన్నుడు కృష్ణ వేణి,బొంతల రామకృష్ణ తరంగిణి, బచ్చు రమేష్ నాగమణి,అచ్చుత రామ సుబ్బారావు నాగమణి దంపతులు వ్యవహరించారు. ఆలయ ఈవో గొలమారు శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో అర్చకులు కార్యక్రమం నిర్వహించారు.

## వార్డు ప్రజలకు అందని నీరు - పట్టించుకోని అధికారులు

అగ్ని న్యూస్,గిద్దలూరు:  నియోజకవర్గంలో గిద్దలూరు టౌన్ నాలుగో వార్డ్ లో దాదాపు నాలుగు రోజుల నుంచి నీటి కోసం ఆ వార్డు ప్రజలు ఎదురు చూస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు.నీటి కోసం వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉండడమే కాకుండా ప్రజలు చరవాణిలో సమాచారం అందిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రజలు దాదాపు నాలుగు రోజుల నుంచి ఇంటి అవసరాలకు నీరు లేక ఇబ్బంది పడుతుంటే మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు కూడా పట్టించుకోక పోవడంతో ప్రజలు తీవ్ర విమర్శలు కూడా చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సంబంధిత నాయకులు నీటిని సరఫరా చేయాలని  ఆ వార్డు ప్రజలు కోరుకుంటున్నారు.

## గంజాయి,డ్రగ్స్ కు దూరంగా ఉండండి

**- సీఐ మల్లికార్జున**





అగ్ని న్యూస్,పొదిలి: యుక్తవయస్సులో మాదక ద్రవ్యాల పై అప్రమత్తంగా ఉండాలని సరదాగా మొదలు పెట్టి జీవితం  నాశనం  చేసుకోవాల్సిన పరిస్థితి ఉంటుందనీ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లిఖార్జునరావు తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో  సి ఐ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల పై  విద్యార్థులకు అవగాహన  కార్యక్రమం  నిర్వహించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్ కు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు పై దృష్టి పెట్టాలని  సూచించారు. గంజాయి,డ్రగ్స్ సమాచారం  ఏదైనా తెలిస్తే  టోల్ ఫ్రీ నెంబర్ 14500, ప్రకాశం పోలీస్ 9121102266 తెలియజేయాలని కోరారు. సమాచారం  అందించిన వారి పేర్లు గోప్యంగా  ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో  ఎస్సై జి.కొటయ్య,కళాశాల ప్రిన్సిపాల్ తారా వాణి, అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర,
మార్కాపురం

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పాఠశాల విద్య బాల బాలికల హక్కు




అగ్ని న్యూస్,పెద్దారవీడు: జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు శనివారం పెద్దారవీడు యం ఆర్ సి నందు ఎంపీడీఓ జి రాజ్ కుమార్ అధ్యక్షతన నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్స్, మహిళా పోలీసులు, సి ఆర్ పి లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ పాఠశాల విద్య బాల బాలికల హక్కు అని పెద్దారవీడు మండలంలో 6 నుండి 18 సంవత్సరాల వయస్సు వారు ప్రతి ఒక్కరూ పాఠశాల కళాశాలలో ఎన్రోల్ అయి ఉండాలని ఏ ఒక్కరూ బడి బయట ఉండటానికి వీలు లేదన్నారు. ఈ విషయంపై జూలై 12 వరకు సచివాలయ సిబ్బంది అయిన ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళ పోలీసులు సీఆర్పి లు సర్వే నిర్వహించి అందరినీ బడిలో చేర్పించాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు డోర్ టు డోర్ సర్వే చేసి ప్రతి ఇంట్లో బడి వయస్సు గల విద్యార్థుల వివరాలు సేకరించాలని బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించాలని కోరారు. సమావేశం అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు అధికారులు గ్రామంలో నేను బడికి పోతా ర్యాలీ నిర్వహించారు.ఈ సమావేశంలో తహసిల్దార్ మండల విద్యాధికారి పి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



అగ్ని న్యూస్, గిద్దలూరు:గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం అమరావతిలో విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. అందులో భాగంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ముత్తుముల అశోక్ రెడ్డి తో పాటు ప్రకాశం జిల్లా టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూల్స్...కాలేజీల బస్సుల తనిఖీ




అగ్ని న్యూస్, ఒంగోలు: జిల్లా ఉప రవాణా కమీషనర్ అర్ సుశీల ఉత్తర్వుల మేరకు శనివారం ఉదయం 08 గంటల నుండి ముంగమూరు జంక్షన్, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో స్కూల్, కాలేజీ బస్సులకు తనిఖీలు నిర్వహించటం జరిగినది. దాదాపుగా 74 స్కూల్ , కాలేజీ బస్సులు వాహన తనిఖీ అధికారుల చే తనిఖీలు నిర్వహించారు.సరైన రికార్డులు లేకుండా తిరుగుచున్న 12 స్కూల్, కాలేజీ బస్సుల మీద కేసులు నమోదు చేయడమైనది. దాదాపుగా 1,03,600 రూపాయలు జరిమానా విధించారు. ఈ తనిఖీలలో మార్కాపురం ప్రాంతీయ రవాణా శాఖాధికారి అమర్ నాయక్ , ఎంవీఐలు ఏ మాధవ రావు, ఏ . కిరణ్ ప్రభాకర్, కే. రామచంద్ర రావు, యల్. సురేంద్ర ప్రసాద్, రవి నాయక్,కె జయ ప్రకాష్, సహాయ తనిఖీ అధికారులు, హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

## ప్రమాద భీమా పథకం పునరుద్ధరణ చేస్తాం



### ఎపియుడబ్ల్యుజె నేతలకు మంత్రి పార్థ సారథి హామీ

అగ్ని న్యూస్,విజయవాడ: జర్నలిస్టుల ప్రమాద భీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరిస్తామని, సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కారం చేస్తామని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి హామీ ఇచ్చారు.ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎ.పి.యు.డబ్ల్యు.జే.) రాష్ట్ర ప్రతినిధి బృందం శనివారం సాయంత్రం తాడిగడప లోని మంత్రి కార్యాలయంలో పార్థసారథిని కలిసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రాన్ని అందచేసింది. సమస్యలను సవివరంగా తెలుసుకున్నారు. తదనంతరం మంత్రి కొలుసు పార్థ సారథి యూనియన్ ప్రతినిధి బృందంతో మాట్లాడుతూ అర్హులైన పాత్రికేయులందరికీ అక్రెడిటేషన్ ఇస్తామని , అది పెద్ద సమస్య కానే కాదని అన్నారు. పాత్రికేయుల ప్రమాద భీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరిస్తామని అన్నారు. ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న విధంగా ఇళ్లస్థలాల విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి రాష్ట్రస్థాయిలో ఒక విధాన నిర్ణయం తీసుకుంటామని మంత్రి అన్నారు. మిగిలిన అంశాలపై త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేసి యూనియన్ ప్రతినిధులతో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.అలాగే ఈ నెల 27 వ తేదిన దివంగత రామోజీరావు సంస్మరణ సభ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విషయం తెలిపారు. జర్నలిస్టుల అందరూ పాల్గొనాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో ఎ.పి.యు. డబ్ల్యు.జే. రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు , ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజెయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచల జయరాజు , ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ , యూనియన్ బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షుడు సి. హెచ్.రాంబాబు తదితరులు ఉన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## విమానాశ్రయాలను రెండేళ్లలో పూర్తి చేస్తాం - మంత్రి రామ్మోహన్ నాయుడు



అగ్ని న్యూస్, అమరావతి: ఏపీ అసెంబ్లీ లాబీలో మంత్రి నారా లోకేశ్ ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కలిశారు. ఇరువురు నేతలు అప్యాయంగా ఆలింగనం చేసుకుని కొద్దిసేపు ముచ్చటించుకున్నారు.ఏపీలో పెండింగ్లో ఉన్న ఎయిర్పోర్టుల పని ఎప్పటిలోగా పూర్తి చేస్తారని రామ్మోహన్ నాయుడుని మంత్రి లోకేశ్ అడగ్గా.. రెండేళ్ల లో పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి చెప్పారు. రెండేళ్లా.. ఇంకా త్వరగా పూర్తి చేయాల ని లోకేశ్ కోరగా ప్రయత్నిస్తామని తెలిపారు.

## మంత్రులకు...ఎమ్మెల్యేలకు అభినందనలు తెలిపిన గౌతం నాగిరెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం: ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొని పలువురు మంత్రులను , ఎమ్మెల్యేలను కలిసి దివంగత మాజీ ఎమ్మెల్యే కందుల నాగార్జున రెడ్డి తనయుడు కందుల గౌతమ నాగిరెడ్డి అభినందనలు తెలిపారు.పాత స్నేహితాన్ని కుటుంబ సాన్నిహిత్యాన్ని , రాజకీయ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు . మంత్రులు అనగాని సత్య ప్రసాద్, సత్య కుమార్ యాదవ్, గొట్టిపాటి రవి ,బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి , పుత్త కృష్ణ చైతన్య , పుట్ట సుధాకర్ యాదవ్ , దామచర్ల జనార్దన్ , వరదరాజులు రెడ్డి, కందుల నారాయణ రెడ్డి , ముత్తుముల అశోక్ రెడ్డి , రెడ్డప్ప గారి మాధవి రెడ్డి , చిదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి , కొణతాల రామకృష్ణ ,ఇతర సభ్యులను కలిసి శుభాభినందనలు తెలియజేసారు. రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకుని బొకే అందజేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.





ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)